RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF PEN

సంపుటి : 03 సంచిక : 150 ఆదివారం 07 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## భారత్ స్వావలంబన కాంగ్రెస్‌కు ఇష్టం లేదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 06)

దేశంలో గత 12 ఏళ్లుగా అరాచకం, అనిశ్చితిని సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. అందుకే ఆ పార్టీని ప్రజలు పదే పదే ఓడిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో రూ.18 వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించిన మోదీ.. సూరత్‌లో జరిగిన సభలో మాట్లాడారు. “దేశంలో కొంత మంది నిరాశావాదులు ఉన్నారు. భారత్ స్వావలంబన సాధించడం వారికిష్టం ఉండదు. ఎప్పుడూ భారత్‌ను ఇతర దేశాలపై ఆధారపడేలా చూశారు. కానీ మా ప్రభుత్వం దేశ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోంది. అందుకే మమ్మల్ని పదే పదే ఎన్నికల్లో గెలిపిస్తున్నారు. అరాచకత్వాన్ని, అనిశ్చితిని, నిరాశావాదాన్ని ప్రజలు ఇష్టపడరు. కాంగ్రెస్ మాత్రం వాటిని ఆసరాగా చేసుకొని రాజకీయ అవకాశాలను సృష్టించుకోవాలని చూస్తోంది. కానీ దేశ ప్రజలు ఆ పార్టీకి గట్టిగా సమాధానం చెబుతూనే ఉన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్ ▶మిగతా 2లో

## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా పైలేరియా కేసులు నమోదవటం, తరచూ ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి పెట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలమని అధికారులు గుర్తించారు. గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవటంతోపాటు, కొన్నిచోట్ల కాలువలు అక్రమణలకు గురయ్యాయి. అక్కడి ప్రజలతో మాట్లాడి అక్రమణలు తొలగించి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు పవన్‌కు వివరించారు. ▶మిగతా 2లో



## అమరావతి అభివృద్ధిని చూసి జగన్‌కు కడుపు మండుతోంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి గొడ్డలి పార్టీ అధినేత జగన్‌కు కడుపు మండుతోందని తెదేపా నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. అమరావతిలో సుమారు 30 వేల మంది కార్మికులు, ఇంజినీర్లు.. భారీ యంత్రాలతో రేయింబవళ్లు కష్టపడుతుంటే చూసి ఓర్చుకోలేకనే జగన్ కుట్రలకు తెరలేపారని దుయ్యబట్టారు. గతంలో భూసమీకరణను వ్యతిరేకించిన వారిని తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోబెట్టుకుని కుట్రలు పన్నుతున్నారని ▶మిగతా 2లో



## ‘బే సిటీ’గా విశాఖ...

**సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం**

**కైలాసగిరి నుంచి భోగాపురం వరకు తీర ప్రాంత సమగ్రాభివృద్ధి**

**గ్రేహౌండ్స్ కు చెందిన 303 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలన్న సీఎం**

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం,జూన్ 06)

విశాఖపట్నం నగరాన్ని ‘బే సిటీ’గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)పై తొమ్మిది జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. విశాఖలోని కైలాసగిరి నుంచి భోగాపురం వరకు ఈ బే-సిటీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని సూచించారు. వీఈఆర్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్ పరిధిలోని 303 ఎకరాల స్థలంలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాలని ఆదేశించారు. అలాగే, కైలాసగిరి ప్రాంతాన్ని అటు ఆధ్యాత్మికంగా,

2



## మేము ఇప్పటికీ కడప కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తోంది: అనిత

**కనిగిరిలో చిరాగ్ పాశ్వాన్ తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనిత**

**వైసీపీ హయాంలో దళితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వ్యాఖ్య**

**తనపై, ఎంఎస్ రాజుపై అట్రాసిటీ కేసులు పెట్టించారని మండిపాటు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ▶మిగతా 2లో

## తాటి చెట్ల సంరక్షణ భాజపా సంకల్పం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

తాటి చెట్ల సంరక్షణ, గీత కార్మికుల అభివృద్ధి భాజపా సంకల్పమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల తాటి మొక్కలు నాటాలని నిర్ణయించామని, అందుకోసం వివిధ జిల్లాల నుంచి తాటి టెంకలు సేకరిస్తామని తెలిపారు. తాటి మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపడతామని వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ‘తాటి, ఈత చెట్ల పెంపకం.. అనుబంధ ఉత్పత్తుల మార్కెటింగ్, పరిశోధనల కోసం రాష్ట్రంలో పామ్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. గీత కార్మికుల జీవనోపాధి పరిరక్షణకు కార్యాచరణ రూపొందిస్తున్నాం’ ▶2లో



## భారత్‌పై ఆంక్షలు పెడితే.. అవి మీకే ఎదురుదెబ్బలవుతాయ్ పశ్చిమదేశాలకు పుతిన్ చురక



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 06)

భారతదేశానికి బయటి నుంచి ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ.. తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే వ్యవహరించిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యాతో సంబంధాల విషయంలో కూడా ముమ్మందు అలాగే వ్యవహరిస్తుందన్నారు. ఆంక్షల రూపంలో భారత్‌ను ఇబ్బందిపెడితే.. అవి తిప్పికొడతాయంటూ పశ్చిమదేశాలకు చురకలు అంటించారు. “భారత్ సార్వభౌమాధికార దేశం. ప్రధాని మోదీ నాయకత్వంలోని భారత్‌కు ఆంక్షల పేరిట ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే... అవి వారికే ఎదురుదెబ్బలవుతాయి. అక్కడి ప్రజలకు అనుకూలమైన ఉత్పత్తులను ఎంచుకోవడానికి ఆ దేశానికి స్వేచ్ఛ ఉంది. ఎవరు ఎలాంటి వ్యాఖ్యలు చేసినా.. భారత్ తన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటోంది” అని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరుగుతోన్న ఆర్థిక సదస్సులో పుతిన్ మాట్లాడారు. ాఖ-57, ఎస్-500 వంటి రష్యా రక్షణ ఉత్పత్తులను భారత్ ఒకవేళ కొనుగోలు చేస్తే.. అమెరికా నుంచి ఆంక్షలు ఎదురుకావొచ్చేమోనని అడిగిన ప్రశ్నకు పుతిన్ బదులిచ్చారు. జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని భారత్ అవలంబిస్తోందని పేర్కొన్నారు.

ఇదిలాఉంటే.. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఆ క్రమంలోనే భారత్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పర్యటించారు. ▶ 2లో

## ప్రయోగాత్మకంగా ‘శ్రీవారి వైద్యసేవ’ ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

తితిదే ఆసుపత్రుల్లో ‘శ్రీవారి వైద్యసేవ’ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన ఐటీ అప్లికేషన్‌ను ఈవో ఎం.రవిచంద్ర ఆవిష్కరించి మాట్లాడారు. ‘ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వైద్యనిపుణుల సేవలు శ్రీవారి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంతి చంద్రబాబు ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రయోగాత్మక దశలో అమలు చేసి, వైద్యుల నుంచి అభిప్రాయాలు సేకరించాక మరింత ▶మిగతా 2లో

## బీసీ వసతిగృహాలు, గురుకులాలకు గ్రేడింగ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)



బీసీ వసతిగృహాలు, గురుకులాల పనితీరు ఆధారంగా వాటికి గ్రేడింగ్ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. వాటి ఆధారంగానే భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల్లో ప్రాధాన్యమివ్వనున్నట్లు పేర్కొన్నారు. వసతిగృహాలు, గురుకులాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు త్వరలో 1,291 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. 142 మంది కుక్, కమాటీలను కూడా నియమిస్తామని చెప్పారు. సచివాలయాల నుంచి 224 మంది వీఆర్వోలు, మహిళా పోలీసులను ప్రభుత్వం డిప్యుటేషన్‌పై వసతిగృహాలకు కేటాయించిందన్నారు. బీసీ విద్యార్థులకు జేఈఈ, నీట్‌కు శిక్షణ ఇచ్చేలా రెండు ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. శుక్రవారం గురుకులాల ప్రిన్సిపాళ్లు, వసతిగృహాల వార్డెన్లతో మంత్రి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ‘ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో వసతిగృహాలను, గురుకులాలను సిద్ధం చేయాలి. పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి. ఆర్వో ప్లాంట్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి’ అని ఆదేశించారు.



## వైసీపీని గంద్ర గొడ్డలి పార్టీగా మార్చారు: జగన్ పై మంత్రి వాసంశెట్టి ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 06)

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ తన సొంత ఇంటి నుంచే వెన్నుపోటు రాజకీయాన్ని ప్రారంభించారని, వెన్నుపోటు దినానికి ఆయనే కేరాఫ్ అడ్రస్ అని మండిపడ్డారు. కన్న తల్లిని, సొంత చెల్లిని కూడా జగన్ వదల్లేదని... బాబాయ్‌కి వెన్నుపోటుతో పాటు గొడ్డలి పోటు కూడా వేయించి వైసీపీని ▶మిగతా 2లో

# ఏఐ ఆధారిత స్క్రీనింగ్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 6)

స్థానిక గవర్నమెంట్ కళాశాలలో శనివారం ఆరు సంవత్సరాల లోపు పిల్లల కోసం రూపొందించిన ఏఐ ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చిన్నారుల అభివృద్ధి దశలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించడం లక్ష్యంగా, ఈ శిక్షణలో అంగన్వాడీలకు అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ శైశవ దశలో చిన్నారుల మానసిక శారీరక మార్పులను అంచనా వేసేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం సమగ్ర అభివృద్ధికి కీలక మలుపని, చిన్నారుల సమగ్ర వికాసానికి సహకరిస్తుందని అన్నారు. శిక్షణలో సిడీపీఓ కె కుమారి చిన్నారుల అభివృద్ధి దశలను, సామర్థ్యాల అంచనాలను అంచలంచెలుగా వివరిస్తూ క్షేత్ర స్థాయిలో విషయాలను వివరిస్తూ, ఏఐ ఆధారిత స్క్రీనింగ్ విధానం, పిల్లల అభివృద్ధి అంచనా పద్ధతులు, డేటా నమోదు విధానం తదితర అంశాల పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి గాలెమ్మ, బేస్తవారిపేట ఐసీడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్రమత్తతో మలేరియా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 6)

ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉంటే మలేరియా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు అని డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ అన్నారు. మండలంలోని చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెదగంజాం పంచాయతీ కొత్త గొల్లపాలెం గ్రామం నందు డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది దోమల ద్వారా వ్యాపించే మలేరియా వ్యాధి నివారణ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ నందు నీరు నిల్వ ఉండనివ్వకండి, దోమల నివారణ చర్యలు చేపట్టండి, ఆరోగ్య శాఖ సూచనలు పాటించండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలన్నారు. దోమలను అరికడదాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే నినాదాలతో గ్రామస్తులకు అర్థం అయ్యాలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి శ్రీ చరణ్ మాట్లాడుతూ జూన్ 1 నుండి 30 వరకు ఆరోగ్య సిబ్బంది అధ్వర్యంలో మలేరియా వ్యాధి పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మలేరియా నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమతెరలు ఉపయోగించడం, వారానికి ఒకసారి "డ్రై డే" పాటించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు అని తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మురళి, ఏఎన్ఎం కళ్యాణి ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# 'బే సిటీ'గా విశాఖ..

ఇటు పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు.అన్ని వర్గాల ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా బీచ్ వాటర్ స్పోర్ట్స్, వినోదాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విశాఖలోని జంతు ప్రదర్శనశాలను ఆధునీకరించి, పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా తీర్చిదిద్దాలని సూచించారు. నగరంలోని ఎర్రమట్టి దిబ్బలు, బౌద్ధ క్షేత్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్టుతో పాటు పోలవరం, పాపికొండలు వంటి ప్రాంతాలు పర్యాటక రంగానికి అదనపు ఆకర్షణగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీ ఎత్తున పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతాలను ఆనుకుని నిర్మించే టౌన్‌షిప్‌ల అభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నీతి ఆయోగ్ సమర్పించిన వీఈఆర్ ప్రాజెక్టు నివేదికపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలని, ముఖ్యంగా విద్యార్థులు, మేధావుల నుంచి విలువైన అభిప్రాయాలు, ఆలోచనలను స్వీకరించాలని సీఎం కోరారు.

ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కిమిడి అచ్చెన్నాయుడు, డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి వరకు గల తొమ్మిది జిల్లాల కలెక్టర్లతో పాటు వీఈఆర్ కన్వీనర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ హరీష్ అభిషిక్త్ కిషోర్ తదితరులు హాజరయ్యారు.

# భారత్ స్వావలంబన కాంగ్రెస్‌కు ఇష్టం లేదు

స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. అంతకుముందు హరియాణాలోనూ అదే జరిగింది. కర్ణాటక ప్రజలు కూడా కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. అందుకే ఆ రాష్ట్రంలో సీఎంను మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని మోదీ విమర్శించారు. గుజరాత్ పర్యటన ముగించుకొని మోదీ.. దమణ్‌దీవికి చేరుకున్నారు. అక్కడ కూడా రూ.2,970 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 7.7% వృద్ధి రేటును భారత్ నమోదు చేసిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయని చెప్పడానికి ఈ గణాంకం ఉదాహరణ అని తెలిపారు. భారత్‌ది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ అని అన్నారు.

# మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

గ్రామస్థుల నుంచి మొదట్లో ప్రతిఘటన ఎదురైనా... వారిని ఎలాగోలా ఒప్పించి అక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సమస్యలు ఉన్నప్పటికీ.. వాటిని అధిగమించి పనులు ముందుకు తీసుకెళ్లిన జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఈనెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని తెలిపారు.

# అమరావతి అభివృద్ధిని చూసి జగన్‌కు కడుపు మండుతోంది

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జగన్‌ను కలిసి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఓ వ్యక్తే.. 24 గంటల్లో మనసు మార్చుకుని తన భూమిని సమీకరణ కింద ఇచ్చేందుకు ముందుకొచ్చారని తెలిపారు. జగన్ కుతంత్రాలు తెలుసుకొనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఉమామహేశ్వరరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అప్పట్లో రాజధాని నిర్మాణానికి వ్యతిరేకంగా ఆళ్ల రామకృష్ణారెడ్డితో కోర్టుల్లో కేసులు వేయించి.. ఇప్పుడు న్యాయ సహాయం, లీగల్ కమిటీలు అంటూ ప్రజల్ని మభ్యపెట్టాలని చూడటానికి సిగ్గుగా లేదా అని జగన్‌పై విరుచుకుపడ్డారు. 'గతంలో అమరావతిని శ్మశానం అన్నారు. భూకంపాలు వస్తాయి. ఎంత లోతులో పునాదులు తవ్వాలో అంటూ అపహాస్యం చేశారు. ఇప్పుడు రాజధాని పనులు వేగవంతమయ్యాయి. ఐకానిక్ భవనాలు, సీడ్ యాక్సిస్ రహదారి, హైకోర్టు, జుడీషియల్ కాంప్లెక్స్, సచివాలయం, హెచ్‌వోడీ భవనాలు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, పైపులైన్లు, విద్యుత్తు, రహదారి నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రగతిని చూసి తట్టుకోలేక జగన్ ఏడుస్తున్నారు' అని ఉమా పేర్కొన్నారు. జగన్‌కు సీడ్ యాక్సిస్ రోడ్డు గురించి కనీస అవగాహన కూడా లేకపోవడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు.

**అక్రమాస్తుల కేసులో త్వరలో ఈడీ కార్యాలయానికి జగన్**

అక్రమాస్తుల కేసులో త్వరలో జగన్ ఈడీ కార్యాలయానికి వెళ్లక తప్పదని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. 'రాబోయే అసెంబ్లీ సమావేశాల నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు పూర్తయి.. వారు ఆయా నివాసాల్లోకి వెళ్లనున్నారు. న్యాయమూర్తుల భవనాలు, ఉద్యోగుల క్వార్టర్స్ ఏడాదిలో పూర్తి కానున్నాయి' అని ఉమామహేశ్వరరావు తెలిపారు.

# మేము ఇప్పటికీ కడప కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తోంది: అనిత

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని... దళిత నాయకురాలైన తనతో పాటు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై కూడా అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టించారని అనిత మండిపడ్డారు. ఆ కేసుల నిమిత్తం నేటికీ తాము కడప కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, సాధారణంగా అంబేద్కర్ విగ్రహాలు ఊరి చివరన ఉంటాయని... కానీ, కనిగిరి పట్టణ నడిబొడ్డున అన్ని వర్గాల ప్రజలు కలిసి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆరుగురు ప్రధానుల వద్ద పనిచేసిన ఘనత దివంగత నేత రామ్ విలాస్ పాశ్వాన్ ది అని కితాబునిచ్చారు.ఇక కూటమిపై వస్తున్న విమర్శలకు కౌంటర్ ఇస్తూ... నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో అందరికీ 'రెడ్‌బుక్' మాత్రమే కనిపిస్తోందని, కానీ ఆయన రాజ్యాంగాన్ని చేతబూని యాత్ర చేసిన విషయం ఎందుకు కనిపించడం లేదని హోంమంత్రి అనిత ప్రశ్నించారు.

# తాటి చెట్ల సంరక్షణ భాజపా సంకల్పం

అని వెల్లడించారు. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుతం కల్లుగీత కులవృత్తుల వారు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వారి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తాటి ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, యాడిగ తదితర వర్గాల సమస్యలు, వారి వృత్తి అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపిశ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పర్యావరణ నిపుణుడు శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**అమ్మ పేరుపై మొక్క నాటండి: లంకా దినకర్**

ప్రధాని మోదీ పిలుపు మేరకు 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమంలో భాగంగా ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ, భావితరాలకు స్వచ్ఛమైన భవిష్యత్తు అందించే లక్ష్యంతో ప్రతిఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి.. దాని సంరక్షణ బాధ్యత స్వీకరించాలని ఆయన కోరారు.

# భారత్‌పై ఆంక్షలు పెడితే.. అవి మీకే ఎదురుదెబ్బలవుతాయ్: పశ్చిమదేశాలకు పుతిన్ చురక

భారత్ తమకు కీలక భాగస్వామి అని పేర్కొన్నారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆయన మన దేశాన్ని ఇబ్బందిపెట్టేలా వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురుపై ఇచ్చిన మినహాయింపులను వీలైనంత త్వరగా తొలగించాలని భావిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం వేళ.. ఆ చమురు భారత్‌కు కీలకమన్న సంగతి తెలిసిందే.

# ప్రయోగాత్మకంగా 'శ్రీవారి వైద్యసేవ' ప్రారంభం

మెరుగుపరుస్తాం. సూపర్‌స్పెషాలిటీ వైద్యనిపుణులు మూడు రోజులపాటు, ఎంబీబీఎస్ వైద్యులు ఏడు రోజులపాటు సేవ చేసే అవకాశం కల్పిస్తాం. వీరికి తిరుమల, తిరుపతిలో వసతి, భోజన సౌకర్యాలు అందిస్తాం. తిరుమల అశ్విని, స్విమ్స్, బర్డ్ ఆసుపత్రి, ఆయుర్వేద ఆసుపత్రి, శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి తదితర తితిదే అనుబంధ సంస్థల్లో సేవలు అందించాల్సి ఉంటుంది. హిందూ మతానికి చెందిన వైద్యులు తితిదే వెబ్‌సైట్‌లో తమ స్లాట్ బుక్ చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు' అని వెల్లడించారు.హైదరాబాద్ ఐ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ వెంకటాచలం, సికింద్రాబాద్ కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్‌వి శాస్త్రి, వైజాగ్ ఆంధ్ర మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, బెంగళూరు ఈఎస్ఐ హాస్పిటల్ ఆర్థో హెచ్‌వోడీ డాక్టర్ పురుషోత్తం వర్చువల్‌గా హాజరై ఈవోతో మాట్లాడారు. తితిదే ఆసుపత్రుల్లో సేవలందించేందుకు అవకాశం కల్పించడం శ్రీవారి అనుగ్రహంగా భావిస్తున్నామన్నారు. అదనపు ఈవో వెంకయ్యచౌదరి, జేఈవోలు డాక్టర్ శరత్, వీరబ్రహ్మం, బర్డ్, స్విమ్స్ సంచాలకులు డాక్టర్ జి.జగదీష్, డాక్టర్ ఆర్.వి.కుమార్ పాల్గొన్నారు.

# వైసీపీని గండ్ర గొడ్డలి పార్టీగా మార్చారు: జగన్ పై మంత్రి వాసంశెట్టి ఫైర్

'గండ్ర గొడ్డలి పార్టీ'గా మార్చారని విమర్శించారు.జగన్ మానసిక స్థితిపై కూడా మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్‌కు ఇచ్చే మందుల డోస్ పెంచితే ఏమవుతుందోనని వైద్యులు భయపడుతున్నారని... ఆయనకు అప్పుడప్పుడు కరెంట్ షాక్ లాంటి చికిత్స అవసరమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రెస్‌మీట్లను ప్రజలు కేవలం 'స్ట్రెస్ రిలీఫ్' కోసం చూసి నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పేకాట క్లబ్‌లు, క్యాసినోలు నడిపించే బ్యాచ్‌కు విద్యా వ్యవస్థలోని బ్రిడ్జ్ కోర్సుల గురించి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. వైసీపీ చేపట్టిన 'కోటి సంతకాల' కార్యక్రమం అభాసుపాలైందని, ప్రజల మద్దతు లేక వైసీపీ నేతలే మళ్లీ మళ్లీ సంతకాలు పెడుతూ ఇబ్బంది పడ్డారని మంత్రి సుభాష్ దుయ్యబట్టారు.

# మూడేళ్ల తర్వాత ఎస్సీ, ఎస్టీ హత్య కేసులో బెస్తబికి ప్రభుత్వ ఉద్యోగం

## సొంత మండల కార్యాలయంలోనే అటెండర్ ఉద్యోగం ఇప్పించిన దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)



మూడేళ్ల క్రితం ఇతర కులాలచే హత్యకు గురైన దోనెపూడి సురేంద్ర భార్య బెస్తబికి దళిత నేత నీలం నాగేంద్ర కృషితో మండలమైన చీరాల మండలం కార్యాలయంలోని తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్ పోస్ట్ మంజూరు అయింది. 2023 వ సంవత్సరం మార్చి 29వ తేదీన ధోనేపూడి సురేంద్ర అను తోటవారిపాలెం గ్రామానికి చెందిన ఎస్సీ యువకుడిని కొంతమంది బిసి మరియు ఎస్టీ యువకులు హత్య చేసి ఈపురుపాలెంలో స్ట్రైట్ కట్ కాలువలో వేశారు. వాసన రాకుండా ఉండడం కోసం సమీపంలో పందులను కోసి సాక్షాదారాలను తారుమారు చేయాలని నిందితులు చూశారు. ఎట్టకేలకు ఈ కేసు ఈపురుపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ హత్య కేసుగా నమోదు అయింది కానీ 2023 వ సంవత్సరంలోనే చీరాల మండలం కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోకి చేరింది. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బంది ఈ కేసులో ధోనిపూడి సురేంద్ర భార్య బెస్తబికి రిలీప్ ఇవ్వడానికి రిపోర్టులు పేరుతో కాలయాపన చేశారు. ఎట్టకేలకు రెండు సంవత్సరాల తర్వాత 8 లక్షల పాతికవేల రూపాయలు బెస్తబికి మంజూరు చేశారు. కానీ బాధితురాలికి చట్ట ప్రకారం రావలసిన ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ గాని అలాగే ప్రభుత్వ ఉద్యోగం కానీ మంజూరు చేయలేదు. ఉద్యోగం ఇచ్చే అధికారం మాకు లేదు అని బాపట్ల కలెక్టర్ వారు కుర్రిలపై కొర్రీలు వేస్తూ బాధితురాలను చీరాల ఎమ్మార్వో రిపోర్టు పంపలేదని ఆర్డిఓ పరిశీలన చేయాలని అన్నారు. మూడు సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగ రిపోర్ట్ కూడా పంపలేదు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి దళిత నీలం నాగేంద్రరావు బెస్ట్ బికి ఉద్యోగ ఆర్డర్ ఇవ్వాలని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కలెక్టర్ కు బాపట్ల జిల్లా కారుణ్య నియమాకాలు గానీ ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాలు ఇచ్చే అధికారం చట్ట ప్రకారం లేదన్నారు. చీరాల మండలం పూర్వపు ప్రకాశం జిల్లా కలెక్టర్ కి చీరాల మండలం సంబంధించిన అవకాశం ఉందని తెలిపారు. జిల్లా నుంచి ప్రకాశం జిల్లా కలెక్టర్ తో బెస్తబి కి ఉద్యోగ ప్రతిపాదన పంపించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ని కలిసి బెస్త బికి తాసిల్దార్ కార్యాలయంలోని ఉద్యోగ నియామక పత్రాన్ని చేయించారు. ఒంగోలు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు యూనీట్ ఆఫీసర్గా చీరాలకు నియమిస్తూ శనివారంలో చీరాల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చీరాల తాసిల్దార్ గోపికృష్ణ కు బెస్తబీకి జాయినింగ్ రిపోర్టు దళిత నాయకుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవికుమార్, మాదిగ పరిరక్షణ సమితి పత్రా బంగారం, మేడికొండ మురళి, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 6)

చిన్నగంజాం శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా గ్రంథపాలకుడు అలహరి లక్ష్మీ మోహన నరసింహచార్యులు అధ్వర్యంలో శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు దాతలు కుర్రి రామసుబ్బారావు, వారి కుమారుడు ఎన్ఆర్ఐ కుర్రి శ్రీనివాసరావు సమకుర్చిన ప్రశంసా పత్రాలను శనివారం విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఎస్ నరసింహారావు, రిసోర్స్ పర్సన్స్ వై రామాంజనేయులు, పి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వేసవిజ్ఞాన శిబిరాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పుస్తక పఠనన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రంథాలయానికి విచ్చేసి గ్రంథాలయంలో ఉన్నటువంటి జ్ఞానాన్ని సంపాదించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు అకాంక్షించారు. కార్యక్రమంలో చివరిగా దాత కుర్రి శ్రీనివాసరావు అందించిన స్నాక్స్‌ని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు అలహరి లక్ష్మీ మోహన నరసింహచార్యులు, జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షులు ఎస్ నరసింహారావు, రిసోర్స్ పర్సన్స్ వై రామాంజనేయులు, పి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
07.06.26 ఆదివారం


# ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 6)

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. ' పల్లెనిద్ర ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అద్దంకి నియోజకవర్గం, అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో నిద్రించిన జిల్లా కలెక్టర్, శనివారం వేకువజామునే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటిని సరఫరా చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో అందిస్తున్న సేవలతోపాటు స్థానిక సమస్యల పై ఆరా తీశారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత గ్రామంలోని చెత్త సంపద నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయ డంతో పాటు వర్మీ కంపోస్టును తయారు చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఆదాయం వచ్చేల నిర్వహణ కేంద్రం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం తిమ్మాయపాలెం రక్షిత నీటి పధకాన్ని, ఎత్తిపోతల పధకాన్ని సందర్శించి సంబంధిత పధకాల వివరాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారుల నుండి అదిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలసి మొక్కలు నాటారు. తదుపరి జిల్లా కలెక్టర్ మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి, నీటిని క్లోరినేషన్ చేస్తున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండ కూడదని ఆయన స్పష్టం చేశారు. అనేక ఖనిజాలతో కూడిన ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ నీటినే తాగేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఇదే ప్రదేశంలో రాష్ట్రీయ గోకుల మిషన్ కింద ఏర్పాటుచేసిన లేగదూడల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా లేగా దూడలకు ఆల్ బెండా జోన్ మాత్రలను వేసే విధానాన్ని పరిశీలించారు. (తరువాయి 4లో...)





# ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నాం

- యువతకు ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక వైసీపీ విషం చిమ్ముతోంది
- ఏడాది తర్వాత నిద్ర లేచి గొడ్డలి పార్టీ నాయకులు
- డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు
- పారదర్శక మా విధానం, మోసం వైసీపీ నైజం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- చెన్నిపాడులో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి

4

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 6)

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చెన్నిపాడులో మంత్రి డాక్టర్ స్వామి ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య 20 మంది మహిళలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నాం.

# కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వల్లంకొండు వెంకటరమణ

## మంత్రి టీజీ భరత్ గుప్తా చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న వెంకటరమణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 6)

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా వల్లంకొండు వెంకటరమణ ను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి రంగనాథ్, ఉపాధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్, వంకదారి నరసింహారావు, మునగా శ్రీనివాస్ కుమార్, రాష్ట్ర మహాసభ డైరెక్టర్ కెవి సుబ్బారావు, మహాసభ బైలా కమిటీ చైర్మన్ చెక్క కేశవరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్య ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్త చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం కడప నగరంలో అట్టహాసంగా జరిగిన కడప జిల్లా (అర్బన్) ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో అధ్యక్షులుగా బెస్త వేముల రామ్ మహేష్, గౌరవ అధ్యక్షులుగా బలుస చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నారంశెట్టి భవాని ప్రసాద్, కోశాధికారిగా దర్శి నాగరాజు, గౌరవ సలహాదారులుగా మెంటా లక్ష్మీనారాయణ తోపాటు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, మహిళ కమిటీ, మీడియా కమిటీ మరియు పలువురు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి టీజీ భరత్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్యతో పాటు పలువురు కడప జిల్లా ఆర్యవైశ్య (తరువాయి 4లో...)

# మహిళల భద్రత, రక్షణకే తొలి ప్రాధాన్యత కల్పించాలి

## రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 6)

మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపడుతున్న మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు పని తీరును రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా పోలీసు అధికారులతో ఆమె కనిగిరిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు సంబంధించిన భౌగోళిక పరిస్థితులు, పోలీసు పరిపాలనా విభజన, సర్కిళ్లు, మండలాల పరిధి, శాంతిభద్రతలు, నేర నియంత్రణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత, రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో (తరువాయి 5లో...)



# దళితుల అభ్యున్నతికి పాటుపడతాం



- కేంద్రమంత్రి పాశ్వాన్
- కనిగిరికి ఏది కావాలన్నా చేస్తాం
- రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారు
- నారీ శక్తి పైనే మాకు నమ్మకం
- అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ చేయడం తన అదృష్టం

4





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 6)

అంబేద్కర్ స్ఫూర్తితో దేశంలోనే దళితుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని కేంద్ర ఆహారశాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణకు కేంద్ర మంత్రి పాశ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాశ్వాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో దళితుల పట్ల వివిక్ష చూపిందన్నారు. ఎన్నికలపుడే కాంగ్రెస్ పార్టీకి దళితులు గుర్తుకు వస్తారన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసిందన్నారు. అందుకే కాంగ్రెస్ కూటమిని ప్రజలు దూరం పెట్టారన్నారు. కేంద్ర మంత్రిగా దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రంగాల్లో ఏపి ని ప్రథమ స్థానంలో

# ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రత్యేక చర్యలు

గ్రామంలో పాడి పరిశ్రమను వృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పశుసంవర్ధకశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్సి కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించగా, ఈ స్మశాన వాటిక స్థలంకు ప్రహరి గోడ కట్టించాలని, కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా, దానికి సంబంధించిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సి కాలనీని సందర్శించి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే స్వచ్ఛ రథం వినియోగం పై కాలనీ వాసులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే శుక్రవారం రాత్రి అద్దంకి మండలం, తిమ్మాయపాలెం గ్రామంలో ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో గ్రామస్తులు కొన్ని సమస్యలను తెలపడం జరిగిందన్నారు. ఆ సమస్యలపై శనివారం ఉదయంనే గ్రామంలో పర్యటించి సంబంధిత సమస్య



పరిష్కారంపై అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగానే ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ఆర్జీలను తీసుకోవడం గాని, అలాగే ప్రజాప్రతినిధులు ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించడం గాని, అలాగే ప్రస్తుతం నియోజక వర్గ స్థాయిలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు.

మన జిల్లాలో మరింతగా ముందుకు వెళ్లి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్థులతో మాట్లాడటం ఆ గ్రామంలో నెలకొని వున్న సమస్యలను తెలుసుకుని సత్వరం పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించేలా కృషిచేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎలా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అనేది తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. పల్లె నిద్ర కార్యక్రమం పై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రకాశం జిల్లా ముందుందని కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అద్దంకి ఆర్డీఓ విజయ జ్యోతి, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.








# ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నాం







మేం పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేక వైసీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు. వైసీపీ కుట్రలు చేదించి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నాం, ఇది పేద ప్రజల విజయం. జగన్ తన పెత్తందారి స్వభావం ఇంకా మార్చుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. చెప్పిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే వైసీపీ ఓర్వలేక విషం చిమ్ముతోంది. 300 దివ్యాంగ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం. మెగా డీఎస్సీతో అత్యంత పారదర్శకంగా 13 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డిఎస్సి పై వైసీపీ నాయకులు 200 పైగా కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఏడాది తర్వాత నిద్రలేచి గొడ్డలి పార్టీ నాయకులు డిఎస్సిలో అక్రమాలు జరిగాయంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో జగన్ కనీసం ఒక టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీ ఏది చేసినా మోసమే. కొండపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం, సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. వైసీపీ ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హితవు పలికారు.

# దళితుల అభ్యున్నతికి పాటుపడతాం

నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. విశాఖలో నలుగురు కేంద్ర మంత్రులం రాష్ట్ర అభివృద్ధి పై సిఎం చంద్రబాబునాయుడుతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. నారీ శక్తి పై తమకు అపారమైన నమ్మకం అన్నారు. రాష్ట్రంలో హెూం శాఖను మహిళకు ఇవ్వడం గర్వనీయమన్నారు. తన తల్లి ప్రోత్సాహంతో తాను ఈ స్థాయిలో నిలవగలిగానన్నారు. మహిళల అభివృద్ధి లేకుంటే దేశమే అభివృద్ధి సాధించదన్నారు. కోట్లాది మందికి ఆరాధ్యదైవమైన డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళిత వర్గాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. కనిగిరిని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. యువనేత నారా లోకేష్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పట్టుకుని తన పాదయాత్రలో పాల్గొన్నారన్నారు. కానీ ప్రతిపక్షం వారు రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ విమర్శించడం సిగ్గుచేటన్నారు. మరో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తొలుత ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ఒంగోలు బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఒక పెద్ద పండుగ వాతావరణం కనిగిరిలో కనిపించింది. జై భీమ్ అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. తీవ్ర ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఎం ఎస్ రాజు, బి ఎన్ విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఏపి మారిటోరియం ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్, గ్రంధాలయ సంస్థ ఛైర్ పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి, ఇతర నాయకులు, దళిత సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.















# కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వల్లంకొండు వెంకటరమణ





సంఘం అధ్యక్షులుగా వల్లంకొండు వెంకటరమణను నియమిస్తూ వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య కడప జిల్లా సంఘం అధ్యక్షులుగా నియమితులయిన వల్లంకొండు వెంకటరమణ మంత్రి టీజీ భరత్ గుప్తా, మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి మాటూరి రంగనాథ్, పబ్బిశెట్టి సురేష్, వంకదారి నరసింహారావు, మునగా శ్రీనివాసకుమార్, దేవతి శంకరయ్య, కేవీ సుబ్బారావుతో పాటు పలువురు రాష్ట్ర నాయకులకు శాలువాతో సత్కరించి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బతి సత్యనారాయణ, సివి నాగేశ్వరరావు, ఎలిశెట్టి ప్రసాద్, దొంతు వెంకటసుబ్బయ్య, వల్లంకొండు అనిత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





# నీట్ లీకేజీకి కారకుడైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

నీట్ లీకేజీ కారకుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించాలని నీట్ పరీక్షలు రాసిన వైద్య విద్యార్థులకు నష్టపరిహారంగా రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సమితి కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను బొద్దింకలుగా పోలుస్తూ మాట్లాడటాన్ని అభిజిత్ దీప్ కే అను లండన్‌లో నివసించే దళితుడు తప్పు పట్టారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను ఇతర రాజ్యాంగ హక్కులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఆక్షేపించడాన్ని దీప్ కే నిరసించారు. ఆ నిరసన ఆగ్రహంతో కాక్రోచ్ జనతా పార్టీని ఏర్పాటు చేశారు. లక్షలాదిమంది యువత మేధావులు కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతు తెలిపారు. శనివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మందితో జరిగిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ దేశంలోని 23 లక్షల మంది సంవత్సరాల పాటు అత్యున్నత నగరాలలో నీట్ పరీక్ష కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ తీసుకున్నారన్నారు. గతంలో ఏమైనా ప్రశ్నాపత్రాలు లీకేజీ ఎక్కడో ఒక నగరంలో ఏదైనా రాష్ట్రంలో జరిగేవి అన్నారు. కానీ విశ్వ గురువు మోడీ పాలనలో నీట్ నిర్వాహణ కమిటీ సభ్యులే నీటుగా

**నీట్ పరీక్ష రాసిన వైద్య విద్యార్థులకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి**
**కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతు తెలుపుతున్నాం**
**దళిత నేత నీలం నాగేంద్రరావు**




పేపర్ లీకేజీ చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారన్నారు. పేపర్ లీకేజీ వైద్య విద్యార్థులు కొంతమంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేసి ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చి వరుసగా మూడవసారి ప్రధానమంత్రిగా దేశాన్ని ఏలుతున్న మోడీ నీట్ పరీక్షలు లీకేజీ కాకుండా చర్యలు తీసుకోకపోవడం మోడీ అవినీతి అక్రమ కమల పాలనకు తార్కాణం అన్నారు. అత్యంత సాంకేతిక నైపుణ్యంతో సనాతన ధర్మం ఎజెండాగా మనువాద పాలన చేస్తున్న మోడీ వైద్య విద్యార్థుల నీట్ పరీక్షను లీకేజ్ చేసి వైద్య విద్యార్థుల కుటుంబాలను కూడా కుంగదీసి మానసిక రోగులుగా తయారు చేశారన్నారు. ప్రతి పక్ష మోడీకి, ఈడి దాడులకి సిబిఐ కేసులకి భయపడి నీట్ కోట్లాది కుంభకోణం పై నోరు మెదపలేదన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ అంబేద్కర్ ఏజెండాతో ఈరోజు ఢిల్లీలో అంబేద్కర్ ఫోటో చేతపట్టుకొని అంబేద్కర్ వారసుడు మోడీ అవినీతి పాలనపై లక్షలాది యువతతో జరిగిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. నీట్ పరీక్షలు తిరిగి నిర్వహించడమే కాకుండా పరీక్షలు రాసిన 23 లక్షల మందికి 5 లక్షల రూపాయల చొప్పున మోడీ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న వైద్య విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే నీట్ లీకేజీ కుంభకోణానికి కారకుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి నరేంద్ర ప్రధాన్ తొలగించాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ మండల లెవెల్ ఈసిడి స్క్రీనింగ్ గురించి ట్రైనింగ్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 6)**

మండలంలోని హైస్కూల్ నందు శనివారం ఏఐ మండల లెవెల్ ఈ సిడి స్క్రీనింగ్ గురించి ట్రైనింగ్ అంగన్వాడీ కార్యకర్తలకు ఇవ్వటం జరిగింది. ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే 0-3 ఇయర్స్ పిల్లల్లో నవచేతన అనే ఒక యాప్ ఇంక్లూడ్ చేయడం జరిగింది. ఈ నవచేతన యాప్ ఎలా అంగన్వాడి టీచర్ 0 టు 6 ఇయర్స్ పిల్లలకి ఎలా హౌస్ విజిట్ చేయాలి, జాగ్రత్తలు ఎలా చెప్పాలి, వాళ్ళ అభివృద్ధి మైలురాళ్లలో లోపాలను ఎలా గుర్తించాలి, దానిని ఎలా సరి చేసుకోవాలి అనేది క్లియర్గా ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా మనకి ఆరోగ్యం గురించి మెడికల్ డాక్టర్ ప్రణతి డెఫిషియన్సీస్ గురించి ఆర్బిఎస్కే దీర్ఘకాలిక వ్యాధుల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. పిహెచ్‌న్ మాట్లాడుతూ డెలివరీ టైంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి తల్లి గర్భవతి అయిన దగ్గర నుంచి డెలివరీ వరకు ఎలా తను తీసుకునే ఫుడ్ ఐటమ్ గాని, జాగ్రత్తల గురించి గానీ చక్కగా తెలియజేశారు. మైల్డ్ స్టోన్స్ గురించి కూడా తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్స్ నాగలక్ష్మి, రమాదేవి ఇద్దరు కూడా అలానే ప్రతి ఒక్క యాప్‌లు అంగన్వాడి కార్యకర్త ఎలా చేయాలి, ఏంటి అనేది కూడా తెలియజేశారు. సిడిపిఓ నవచేతను గురించి, అలానే ఆదర్శాల గురించి రెండిటికి గల తేడాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్ శిక్షణ




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 6)**

మార్కాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గర్ల్స్ హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏఐ ఆధారిత ఈసీడీ (ఎర్లీ చైల్డ్ డెవలప్మెంట్) స్క్రీనింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నవచేతన కార్యక్రమం ద్వారా 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భాషా అభివృద్ధిని శాస్త్రీయంగా అంచనా వేయడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ వయస్సు పిల్లల ఎదుగుదలలో అత్యంత కీలకమైందని, ముందస్తు అంచనాల ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఏఐ ఆధారిత స్క్రీనింగ్ యాప్ ద్వారా వయస్సు ఆధారంగా పిల్లల అభివృద్ధిని తొమ్మిది దశలుగా విభజించి సులభంగా స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సమ్మతి తప్పనిసరి అని సూచించారు. పిల్లల సమగ్రాభివృద్ధికి “లవ్, టాక్, ప్లే” అంశాలు కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా మెలగడం, తరచూ మాట్లాడడం, ఆటలలో భాగస్వామ్యం కావడం ద్వారా వారి అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తల మొబైల్ ఫోన్లలో ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి, ప్రభుత్వం అమలు ప్రారంభించిన వెంటనే పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. డాక్టర్ సాయి చరణ్ తేజ మాట్లాడుతూ పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, ఎదుగుదల ఆలస్యం వంటి సమస్యలను ఈ స్క్రీనింగ్ ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. స్క్రీనింగ్ ఫలితాల ఆధారంగా ఆకుపచ్చ (సాధారణం), పసుపు (గమనించాలి), ఎరుపు (రిఫరల్ అవసరం)గా వర్గీకరించి, అనుమానాస్పద లక్షణాలు ఉన్న పిల్లలను జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రాలకు పంపిస్తారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు నిలోఫర్, ఎం బుజ్జి, రవికుమారి, అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణకే తొలి ప్రాధాన్యత కల్పించాలి







అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచే విధంగా అధికారులు తమ విధులను నిర్వహించాలని సూచించారు. పోలీసు స్టేషన్లకు వచ్చే బాధితులకు న్యాయం చేయడంతో పాటు, వారి పట్ల సానుకూలంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని తెలిపారు. ఫింగర్ ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర నియంత్రణలో మరింత విస్తృతంగా వినియోగించాలని సూచించారు. నిందితులకు శిక్షించబడేలా దర్యాప్తు చేపట్టి, మంచి పోలీసింగ్ ద్వారా నేరస్థుల్లో భయాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎవరైనా నేరాలకు పాల్పడితే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మైనర్ బాలికలపై జరుగుతున్న నేరాలకు గల కారణాలను విశ్లేషించి, వాటి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను మంత్రి కోరారు. ఇటీవల జరిగిన బస్సు రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని ప్రశంసించారు. మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, మహిళలు, బాలికలకు సంబంధించిన నేరాల నియంత్రణ, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, నేర ప్రవృత్తులపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలపై జరిగే నేరాల దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేసి, న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలు దాఖలు చేస్తున్నామని తెలిపారు. పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా ప్రత్యేక చర్యలు చేపట్టిన ఫలితంగా శిక్షల శాతం పెరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శక్తి టీమ్స్, డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా మహిళల భద్రత, చట్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా నిర్వహిస్తున్నామని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లు అమలు చేసి, ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేసినట్లు వివరించారు. అలాగే, చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, నేరాల నివారణకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర హోం మంత్రి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, కనిగిరి ఇన్‌చార్జి డీఎస్పీ పి శ్రీధర్, సిఐలు పాల్గొన్నారు. ముందుగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ నందు నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.

## అంగరంగ వైభవంగా యాదవరాజుల శ్రీ గంగమ్మ తిరునాళ్ల



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 6)**

మండలంలోని కడవకుదురు గ్రామంలో ఉన్న యాదవరాజుల ఇలవేల్పు గ్రామదేవత శ్రీ గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా రొండో రోజు వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఉదయం సమయంలో మహిళలు పెద్ద ఎత్తున శివలయం వద్దకు తరలివెళ్లి రంగులతో అమ్మవారి అకృతితో ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గంగమ్మ అమ్మవారిని అలంకరించి ఎంతో భక్తిశ్రద్ధలతో డప్పుల వాయిద్యాలు, కోలాటాలతో వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం భక్తులను అలరించింది. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇ కార్యక్రమంలో గ్రామ పేద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ బసినేపల్లి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని వారి కార్యాలయంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ బసినేపల్లి రాజశేఖర్, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాలతో పాటు ఇండస్ట్రియల్ ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయటమే ఈ ఎన్జీఓ లక్ష్యం అని వారు తెలిపారు. అందుకు పార్లమెంట్ సభ్యునిగా తన తోడ్పాటు ఎప్పుడు ఉంటుందని ఎంపి మాగుంట తెలిపారు. ముందు ముందు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మాగుంట తెలిపారు.

## జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి




**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 6)**

జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సద్దాం క్లినిక్ నందు శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి అనే గోడపత్రికను ఆవిష్కరించడం జరిగినది. జన విజ్ఞాన



వేదిక కంభం మండల శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం అన్నారు. అధ్యక్షులు వరికుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలనలో జన విజ్ఞాన వేదిక పాత్ర ఎనలేనిది అని అన్నారు. ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మానవుడు రాతియుగం నుండి రాకెట్ యుగానికి చేరడానికి మానవులు చేసిన శాస్త్రీయ పరిశోధనలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి షేక్ మస్తాన్, ఉపాధ్యక్షులు ఎస్ తిరుమలనాద్, డి నాగేంద్రుడు, సభ్యులు పోస్టల్ వెంకటేశ్వర్లు, కరిమున్నిషా, ఆశ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటిగా మార్చడంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర కార్పోరేషన్ ప్రత్యేక అధికారి పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 6)

150 సంవత్సరాల చారిత్రక నేపధ్యం ఉన్న ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటిగా మార్చడంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర కార్పోరేషన్ ప్రత్యేక అధికారి పి రాజాబాబు పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఒంగోలు నగరానికి చాలా ప్రాధ్యానత ఉందని, సుమారు 150 సంవత్సరాల క్రితం ఏర్పడిందని, ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపధ్యంలో ఈ నాలుగు నెలల కాలంలో ఒంగోలు నగరాన్ని రాష్ట్రంలో ఉత్తమ నగరంగా, పరిశుభ్రమైన నగరంగా తీరిదిద్దేలా ప్రణాలికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని ఒంగోలు నగరంలో గత నెల 23వ తేదీ నుండి జరుగుచున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో నగర ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని గత నెల 23వ తేదీ నుండి నాలుగు వారాలపాటు ఒక క్రమపద్ధతిలో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మొదటి వారంలో నగరంలోని చెత్త ఎక్కువగా పేరుకుపోయే రెడ్ స్పాట్లు (ఎక్కువగా చెత్త పేరుకుపోయే ప్రాంతాలు), యెల్లో స్పాట్లు (పాక్షికంగా చెత్త పేరుకుపోయే ప్రాంతాలు) పూర్తిగా తొలగించడంపై దృష్టి సారించడం, రెండవ వారంలో కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచి, నీటి నిల్వలు, వరద సమస్యలను నివారించడానికి చర్యలు తీసుకోవడం, మూడవ వారంలో నివాస, వాణిజ్య ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, నాల్గవ వారంలో పబ్లిక్ టాయిలెట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రజా ప్రదేశాలను శుభ్రపరచడం ద్వారా హైజీన్ ప్రమాణాలను పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మున్సిపల్ సిబ్బంది కృషితో పాటు నగర ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, పారిశుధ్య కార్మికులకు అందించాలి. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా నగర ప్రజలకు సూచించారు. ఒంగోలు నగరంలో స్వచ్ఛ సర్వేక్ష ప్రారంభం కానున్నదని, ఒంగోలు కార్పోరేషన్ స్వచ్ఛ సర్వేక్ష ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ 2026 నిబంధనలు రావడంతో పాటు అందులో పౌరుల బాధ్యతలను కుడా పొందపర్చడం జరిగిందన్నారు. ఈ నిబంధనల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, ఎవరైనా పారిశుధ్య నిర్వహణ నిబంధనలు అతిక్రమిస్తే వారి పై జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ట్ స్పష్టం చేసారు. స్వచ్ఛ సర్వేక్ష కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ కార్యాలయంలో 1800425238 టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా 24/7 పనిచేసేలా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఒంగోలు నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను త్వరలో ప్రారంభించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు నగరంలోని ప్రధాన కాలువైన పోతురాజు కాలువను ఆధునీకరించడంతో పాటు ఆక్రమణలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామాయపట్నం పోర్టు, దానికి అనుసంధానంగా సుమారు 4 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో బిపిసిఎల్, ఇండోసోల్, వంటి భారీ పరిశ్రమలు ప్రకాశం జిల్లాలో రానున్న నేపద్యంలో ఒంగోలు నగరాన్ని మరింత సుందర నగరంగా, ఆకర్షణీయమైన, పరిశుభ్రమైన నగరంగా మార్చడంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన ఒంగోలు నగర ప్రజలను కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, ఎంహెచ్‌ఓ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆవులూరిని యలమందను పరామర్శించిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)

ఇటీవల కేదార్నాథ్ యాత్ర సందర్భంగా అనుకోకుండా అకాల మృత్యువు బారినపడిన స్థానిక మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఆవులూరి నాగేశ్వరి మరణం సందర్భంగా వారి కుటుంబాన్ని శనివారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శిం చారు. స్థానిక విశ్వనాపురం ఒకటో లైన్‌లో వారి స్వగృహంలో నాగేశ్వరి భర్త సీనియర్ టిడిపి నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమందను కలిసి జరిగిన సంఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గునుపూడి భాస్కర్, మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ పాస్‌బుక్ పోతే రూ.250 చెల్లించాలా?

### భారత్ గ్యాస్ ఏజెన్సీ పై ఆరోపణలు
### ఇంటి వద్దకు గ్యాస్ సరఫరా ఎక్కడ
### వినియోగదారుల ఆవేదన



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 6)

మండలంలోని శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ సేవల పై పలువురు వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ పాస్‌బుక్ పోగొట్టుకున్న వారికి నిబంధనల ప్రకారం తక్కువ రుసుముతో డూప్లికేట్ పుస్తకం ఇవ్వాల్సి ఉండగా రూ.250 వరకు వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తానికి సంబంధించి అధికారిక రసీదు కూడా ఇవ్వడం లేదని కొందరు వినియోగదారులు తెలిపారు. అలాగే గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత సిలిండర్ అందుకోవడానికి వారం రోజుల వరకు వేచి చూడాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్లను వినియోగదారుల ఇళ్ల వద్దకు సరఫరా చేయకుండా, ఏజెన్సీ కార్యాలయం వద్ద లేదా గ్రామంలోని ఒక నిర్దిష్ట ప్రదేశంలో వాహనాలను నిలిపి ఉంచి, వినియోగదారులనే అక్కడికి వచ్చి సిలిండర్లు తీసుకెళ్లాలని సూచిస్తున్నారని ఆరోపించారు. ఈ విధానం వల్ల ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా నిబంధనల ప్రకారం సిలిండర్లను వినియోగదారుల ఇంటి వద్దకే అందించాలని, అదనపు వసూళ్ళు, సరఫరా విధానంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## భావన్నారాయణడికి మల్లెపూల సేవ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 6)

మండలంలోని చిన్నగంజాం గ్రామంలో వేంచేసిన శ్రీ భూసమేత భావన్నారాయణ స్వామి దేవలయం నందు స్వామి వారికి శనివారం మల్లెపూల సేవ అత్యంత ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అలయ పూజరి అలహరి లక్ష్మీ మోహన నరసింహ చార్యులు భూసమేత భావన్నారాయణ స్వామిని ప్రత్యేకంగా కొలువుదీర్చి, వారి పాదాల నుంచి కంఠం వరకు పువ్వులతో మునిగిపోయేలా విశేష పుష్పార్చన చేస్తారు. ఈ కార్యక్రమనికి చుట్టుపక్కల గ్రామల ప్రజాలు,భక్తులు హజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అలయ కమిటీ అధ్వర్యంలో తీర్థప్రసాదం, అల్పాహార వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి

### బిజెపి నాయకులు జివి రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 6)

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా శుభం ఫంక్షన్ హాల్ నందు మార్కాపురం జిల్లా బిజెపి అధ్యక్షుడిగా పివి కృష్ణారావు ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొననున్నట్లు బిజెపి నాయకులు జివి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం పెద్దారవీడు మండలం గోబ్బూరు గ్రామంలో మన ఊరు - మన జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి జెండా ఆవిష్కరణలో పాల్గొంటారన్నారు. కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పొదిలి మండల తహాశీల్దార్‌గా కె చిరంజీవి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)

సాధారణ బదిలీల్లో భాగంగా మార్కాపురం జిల్లాలో శనివారం రాత్రి దాదాపు 18 మంది తహశీల్దార్లకు స్థాన చలనం కలిగించారు. అందులో భాగంగా పొదిలి మండల తహశీల్దార్ ఎం.వి కృష్ణారెడ్డిని మార్కాపురంకు బదిలీ చేశారు. ఇదే క్రమంలో మార్కాపురం తహశీల్దార్‌గా పని చేస్తున్న కె చిరంజీవిని పొదిలి మండల తహశీల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత ఉత్తర్వులు జారీ చేశారు.




## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 6)

కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన భారీసభలో రాష్ట్ర హోంశాఖమంత్రి వంగలపూడి అనిత, సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఇంకా పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ నేతలు రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, సుదర్శి శ్యామ్, పులి నాగరాజు, చనుమాల శ్రీధర్, మెండా లెనిన్, ఈదర నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛభారత్ - స్వచ్ఛఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## యాగంటి మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 6)

"స్వచ్ఛభారత్ – స్వచ్ఛఆంధ్ర" అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, ఇది ప్రతి పౌరుడి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ నాయకులు యాగంటి మల్లికార్జున రావు అన్నారు. శనివారం మాచర్ల పట్టణం నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్‌ను నరేంద్ర మోదీ 2014లో ప్రారంభిస్తే, మన చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛఆంధ్ర' పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో దానిని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారు.

**గత 5 ఏళ్లలో పారిశుధ్యం పడకేసింది....**

గత ప్రభుత్వ హయాంలో చెత్త సేకరణ ఆగిపోయింది, డంపింగ్ యార్డులు నిండిపోయాయి, గ్రామాల్లో ఎక్కడ చూసినా మురికి కుప్పలు. 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' అని పేరుకే బోర్డులు పెట్టారు కానీ క్షేత్రస్థాయిలో పనులు శూన్యం అని గత ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం లో పారిశుధ్యన్ని నిర్లక్ష్యం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రని డంపింగ్ యార్డ్ గా చేసిన ఘనత వైసిపి పార్టీదని మరియు చెత్త మీద పన్ను వేసినా చెత్త ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరస్కరించారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మార్పు మొదలైంది అని నారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన 24 నెలల్లోనే పారిశుధ్యానికి పెద్దపీట వేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనాలు, తడి–పొడి చెత్త వేరుచేసే డస్ట్‌బిన్‌లు, కంపోస్ట్ షెడ్లు మంజూరు చేశారు. 'ఒక ట్రిలియన్ ఎకానమీ' లక్ష్యం చేరాలంటే ముందు మన వీధులు, మన ఊర్లు శుభ్రంగా ఉండాలి అని ప్రజలను కోరారు. స్వచ్ఛత అంటే కేవలం ఊడ్చడం కాదు, ఉదయం లేవగానే ఇంటిని, పరిసరాలను శుభ్రం చేసుకోవాలి. మన వీధి శుభ్రం – చెత్తను రోడ్డు మీద వేయకుండా మున్సిపాలిటీ వారి వాహనానికి ఇవ్వాలి. మన ఆలోచన శుభ్రం – ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి, బహిరంగ మలవిసర్జన పూర్తిగా మానేయాలి. మన బాధ్యత – పక్కవారికి కూడా స్వచ్ఛత పై అవగాహన కల్పించాలి అని వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రతే సంపూర్ణ ఆరోగ్యానికి మూలం అని డెంగ్యూ, మలేరియా, అంటూ వ్యాధులు లాంటి రోగాలు రాకుండా ఉండాలంటే ముందు మనం దోమలు పెరగకుండా చూడాలి అని అది మన చేతిలోనే మన పరిసరాల పరిశుభ్రత లోనే ఉంది అని వెల్లడించారు.

మాచర్ల నియోజకవర్గ యువతకు యాగంటి పిలుపు

మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి యువకుడు కేవలం చదువు ఉద్యోగం అనే ధ్యాసలో కాకుండా స్వచ్ఛంద సేవ కూడా సమాజానికి చేయాల్సిన బాధ్యత ఉంది అని కాబట్టి ప్రతి యువకుడు 'స్వచ్ఛతా సైనికుడు' కావాలి అని ప్రతి ఆదివారం 1 గంట 'శ్రమదానం' చేసి మీ గ్రామాన్ని, మీ ప్రాంతాల్ని మీ వార్డుల్ని మీరే దత్తత తీసుకోండి అని యువకులు తలుసుకుంటే ఏదైనా సాధించగలరని యాగంటి యువతకి పిలుపునిచ్చారు. కూటమి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి 'తడి చెత్త – పొడి చెత్త' పై అవగాహన కల్పిస్తున్నారు అని వెల్లడించారు. మాచర్ల పట్టణంలో మున్సిపాలిటీ నుంచి వచ్చే పారిశుద్ధ్య కార్మికులు మనం నిద్ర లేవకుండానే మన ఇంటి ముందుండే మురికి కాలువలని శుభ్రం చేయటం, రోడ్లన్నీ క్లీన్ చేయడం, బ్లీచింగ్ చాలి మన పరిసరాలను ఆరోగ్యవంతంగా మారుస్తున్న ఘనత ఈ పారిశుద్ధ కార్మికులది అని వెల్లడించారు. పారిశుద్ధ కార్మికులు కరోనా టైం లో ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను కరోనా బారిన పడకుండా కాపాడటమే కాకుండా కరోనా వల్ల చనిపోయిన వారికి రక్తసంబంధికులే వదిలేసి వెళితే వారికి అంత్యక్రియ కార్యక్రమాలు చేసిన ఘనత కూడా ఈ పారిశుద్ధ కార్మికులది అని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వీరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని మాచర్ల నియోజకవర్గ ప్రజలకి సూచించారు. మాచర్ల ప్రజలందరూ కూడా వీరిని సామాజిక డాక్టర్స్‌గా భావించి వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న నిజమైన డాక్టర్లని కొనియాడారు వారికి ఘనంగా సాల్వాల్ కప్పి సత్కరించారు. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుప్పం, మంగళగిరి నియోజకవర్గాల దీటుగా భారీ ఎత్తున నిధులు తీసుకువస్తూ మాచర్ల నియోజకవర్గాన్ని మరి ముఖ్యంగా మాచర్ల పట్టణాన్ని పూర్తిగా సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు నిర్మాణాలను చేపట్టి స్వచ్ఛభారత్– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మన పల్నాడు ప్రాంతంలో కలిసిత నీరు తాగి అనారోగ్యాలు పాడవుతున్న మన పల్నాడు ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత జల్ పథకం నుంచి రూ.1200 కోట్లు నిధులు తీసుకువచ్చి మాచర్ల మరియు గురజాల నియోజకవర్గాల్లో గ్రామ గ్రామానికి వీధి వీధికి, ఇంటింటికి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని వచ్చే పది నెలల్లో అందించడానికి మన అభివృద్ధి ప్రదాత లావు శ్రీకృష్ణదేవరాయలు భారీగా నిధులు తీసుకొచ్చినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా నేను మాచర్ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను – మన ఊరు, మన బడి, మన గుడి, చర్చి, మసీదు వంటి ప్రార్ధన మందిరాలు, మన ఆసుపత్రి శుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిదీ. 'స్వచ్ఛ మాచర్ల – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' నిర్మిద్దాం అని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమర దుర్గారావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ చందు గౌడ్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, బృంగ బాబు, కూటమి నాయకులు, యువత, మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.






## ఐఐటీ అడ్వాన్స్‌లో ఆల్ఫా హైస్కూల్ పూర్వ విద్యార్థుల ప్రతిభ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)

పొదిలి పట్టణంలోని ఆల్ఫా హై స్కూల్ పూర్వ విద్యార్థులు జాతీయ స్థాయి ఐఐటీ అడ్వాన్స్ 2026 విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు షేక్ అక్రమ్ ఆల్ ఇండియా 4392వ ర్యాంక్, బి వైష్ణవి ఆల్ ఇండియా 5679 ర్యాంకులు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొరావడం జరిగింది. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని ఆల్ఫా విద్యా సంస్థల చైర్మన్ మాలకొండారెడ్డి, ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫా విద్యాసంస్థల చైర్మన్ మాలకొండారెడ్డి, ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. అన్ని రంగాల్లో మా విద్యార్థినీ, విద్యార్థులు ర్యాంకులతో ముందుకు దూసుకుపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పేద విద్యార్థినికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 6)

మండలంలోని అలాగాయపాలెం గ్రామానికి చెందిన కటారి శ్రీకన్య పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆమెను అభినందించారు. విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సాహంగా రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని శనివారం అందజేసి, ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

## ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతాం

ప్రజలకు సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారు

కూటమి ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు

కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా



(షణ్ముఖ వెలుగు, కడప, జూన్ 6)

ఐకమత్యంగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కడపలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆర్యవైశ్యులు ముందుండి సేవా కార్యక్రమాలు చేస్తారన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండి బలం చూపించుకుంటేనే తగిన గౌరవం దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. అందుకు తగ్గట్టుగానే సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యుడినైన తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆయన తనపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్టుగా పరిశ్రమల శాఖకు పూర్తి న్యాయం చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కొలువైన పెనుగొండకు వాసవి పెనుగొండగా పేరు మార్చడం జరిగిందని, అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అంతే కాకుండా అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి కష్టమొచ్చిన అండగా ఉంటానని చెప్పారు. ఇక పదవులు పొందిన వారందరూ కష్టపడి పనిచేయాలని మంత్రి టీజీ భరత్ గుప్తా సూచించారు. ఆర్యవైశ్యుల సంఘాలన్నీ కలిసి ఏడాదికి ఒకసారైనా మంచి కార్యక్రమం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విరజానంద స్వామిజీ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, పెనుగొండ సుబ్బరాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెస్తవేముల రామ్ మహేష్, మహాసభ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, సేవాదల్ అధ్యక్షులు శబరి వరప్రసాద్, యువజన విభాగ అధ్యక్షులు నాగరాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు కొప్పరపు రజినీ, ఆర్యవైశ్య సంఘం కడప అధ్యక్షులు వెంకట సతీష్ కుమార్, ప్రొద్దుటూరు అధ్యక్షులు రామ మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు.

## పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన పై తక్షణమే దృష్టి సారించాలి

కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 6)

జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో టాయిలెట్లు, త్రాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనపై తక్షణమే దృష్టి సారించాలని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. శనివారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి తాగునీరు, పారిశుధ్య కమిటీ సమావేశం జరిగింది. జలజీవన్ మిషన్ పథకం కింద జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ క్రమంలో పాఠశాలలు, కళాశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, ఇతర పారిశుద్ధ్య సదుపాయాలపై ప్రత్యేకంగా చర్చించారు. మరమ్మతులు, ఇతర నిర్వహణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంటే పాఠశాలలు పునః ప్రారంభమయ్యేలోపు వీటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామపంచాయతీ, సిఎస్ఆర్ నిధులతో పాటు దాతల సహాయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఏ పిడి నారాయణ, గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, డీఈవో రేణుక, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్

### ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు

### జిల్లా కలెక్టర్ రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 6)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దని, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అద్దంకి మండలం, తిమ్మాయపాలెం గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించడంతో పాటు ఎంత శాతం ప్రక్రియ పూర్తి చేసారు. ఏ విధంగా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ లో నిర్లక్ష్యం వద్దని, వంద శాతం ఓటర్ల మ్యాపింగ్ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అత్యంత పారదర్శకత, నాణ్యత ఉండాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అద్దంకి ఆర్డిఓ విజయజ్యోతి, మండల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత సమాజానికి పాటుపడండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 6)**

ప్రతి ఒక్కరు శుభ్రతను పాటించడం తో పాటు ఇళ్ల నుంచి వచ్చే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించడం ద్వారా కాలుష్య రహిత సమాజానికి పాటు పడవచ్చని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. మార్కాపురం పట్టణంలోని బృందావనం అపార్ట్మెంట్లో శనివారం నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల చెత్తను ఒకే డబ్బాలో వేసి అందించడం ద్వారా అది భూ,జల, వాయు కాలుష్యలకు దారితీస్తుందని వివరించారు. ఇలా వేరు చేయడం వల్ల కొంత భాగం చెత్త నుంచి ఎరువు తయారు చేయడానికి వీలవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతంగా ఉంటేనే భావితరాల భవిష్యత్తును కాపాడుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు నిర్లక్ష్యంతో వ్యవహరించకుండా ప్రభుత్వం చెప్పిన విధంగా పాటించి సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ముగిసిన ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 6)**

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 40 రోజుల పాటు జరిగిన ఉచిత వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రారంభం నుండి రోజుకు 40 నుంచి 50 మంది విద్యార్థులు హాజరవుతూ ఉలవపాడు గ్రంథాలయ ప్రాంగణంలో విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలతో సందడి చేశారు. ఇన్ని రోజుల పాటు జరిగిన వేసవి విజ్ఞాన తరగతుల్లో విద్యార్థులకు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో ప్రతి రోజూ జరిపిన ఆటలలో సుమారు 400 బహుమతులు అందించడంలో వారికి రూ.3,000లు ప్రైజ్ మనీ అందించడం జరిగింది. ఈ రోజు కార్యక్రమానికి కూడా నా మిత్రుడు వక్కల గడ్డ సత్యం (మెడికల్ షాప్) వారు పిల్లలకు లెమన్ జ్యూస్ అందించి పిల్లల ప్రేమకు పాత్రులయ్యారు. ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ఇంత ఘనంగా జరగటానికి ఆర్థికంగా సహకరించిన గొప్ప మనసు కలిగిన దాతలందరికీ పేరు, పేరునా గ్రంథపాలకుడిగా తన హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ఇన్ని రోజులు ఎక్కువ మంది విద్యార్థులను గ్రంథాలయానికి పంపిన వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 42 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

# ఎమ్మెల్యేలను కలిసిన టీడీపీ నాయకులు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 6)**

పొదిలి పట్టణంలోని గొట్టిపాటి సూరి నివాసంలో శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజులు మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. కనిగిరిలో జరిగే డాక్టార్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణం సందర్భంగా ఎం ఎస్ రాజు పొదిలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా





టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులతో పాటు ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్ ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలు అంశాల పై ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఇద్దరూ చర్చించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మార్కాపురం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు గిద్దలూరి శ్రీకాంత్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోవూరి నరేష్ బాబు, ఎస్సీ సెల్ నాయకులు ముక్కెర కిరణ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి సత్య కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కొలిశెట్టి పవన్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 6)**

నేడు కడప జిల్లా పులివెందులలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో భాగంగా కడపకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ జిల్లా పరిషత్ హాలులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు పవన్ కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ జిల్లాలో యువతకు సంబంధించిన అంశాలు, బీజేవైఎం కార్యకలాపాలు, రాబోయే కార్యక్రమాల పై మంత్రితో చర్చించారు. మంత్రి సత్య కుమార్ యువ నాయకుల కృషిని అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి యువశక్తి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భాజపా నేతలు, కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com